# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 330 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 14-1-2025 | వెల : .రూ. 5.00




## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

న్యూఢిల్లీ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

-మిగతా 2 లో



## తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్

హైదరాబా

కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో

-మిగతా 2 లో




పాఠకులకు..
శ్రేయోభిలాషులకు..
ప్రకటనకర్తలకు..
సంక్రాంతి శుభాకాంక్షలు

### సెలవు

నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున బుధవారం , గురువారం పత్రిక వెలువడదు..
పునర్దర్శనం శుక్రవారం



## ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం



- మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం
- సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ
- పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే
- మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మంత్రుల శంకుస్థాపన

ఖమ్మం,జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా

-మిగతా 2 లో



## జపాన్‌లో మరోమారు భూకంపం

సునామీ హెచ్చరికలు జారీ

టోక్యో,

జపాన్‌లో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9 గంటల సమయంలో దేశ నైరుతి ప్రాంతంలో 6.9 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్లు దేశ వాతావరణ ఏజెన్సీ తెలిపింది. క్యుషు ద్వీపంలోని మియాజాకి ప్రాంతంలో 37 కిలోమీటర్ల లోతులో భూకంప

-మిగతా 2 లో



## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి

ఖమ్మం,జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)

:తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు

-మిగతా 2 లో

## ప్రారంభమైన మహాకుంభమేళా

### తొలిరోజే కోటిన్నరమంది పుణ్యస్నానాలు

- లక్షలాదిగా తరలివచ్చిన నాగ సాధువులు..
- ప్రత్యేక ఆకర్షణీయంగా మహిళా నాగ సాధువులు
- 40 కోట్ల మంది వస్తారని అంచనా...
- ఈ కుంభమేళా చూడటం అదృష్టంగా భావిస్తున్న జనం



ప్రయాగ్‌రాజ్,జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్

-మిగతా 2 లో

## అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు

హైదరాబాద్,జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)

నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్‌ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు



మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల

-మిగతా 2 లో

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

(మొదటి తరువాయి)

నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు.
ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ ఛీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రఘునాధ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వలేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను తక్కువ ఖర్చు రూ. 54 కోట్లతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనుండడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాకు వ్యవసాయంతో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంత్రి తుమ్మల పట్టబట్టి మరి సాధించారన్నారు. సంక్రాంతి కానుకగా రఘునాధపాలెం ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇవ్వాలని తుమ్మల పట్టుబట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మంత్రులమందరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. రూ. 1.8 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టు నిర్మించినా.. సాగులోకి మాత్రం తీసుకు రాలేదన్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మించి.. ఒక్క ఎకరాకు సైతం సాగు నీరు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా రైతులు పంట పండించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని ఆయన పేర్కొన్నారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

(మొదటి తరువాయి)

నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ధ్వారా రూ. 12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ప్రారంభమైన మహాకుంభమేళా


(మొదటి తరువాయి)



సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు?న్నాను' అని యోగి పేర్కొన్నారు. మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# గత ఏడాదిలో హతమైనఉగ్రవాదుల్లో పాకిస్తానీయులే ఎక్కువ

**న్యూఢిల్లీ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ సోమవారం మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకుకోవడంతో ఎంతో



దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)
టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

# తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

# జపాన్‌లో మరోమారు భూకంపం

(మొదటి తరువాయి)

కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే మియాజాకితోపాటు కొచీ ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. గతేడాది ఆగస్టులోనూ జపాన్‌లో రెండు భారీ భూకంపాలు సంభవించాయి. 6.9, 7.1 తీవ్రతతో ఏర్పడిన రెండు శక్తిమంతమైన భూకంపాలు నైరుతి దీవులైన క్యుషు, షికోకులను కుదిపేశాయి. అనేక ప్రాంతాలకు అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే.. ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గతేడాది జనవరి 1న సుజు, వాజిమా పరిసర ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపంలో 300 మందికి పైగా మృతి చెందిన విషయం తెలిసిందే

# అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు



(మొదటి తరువాయి)

మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య-మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.

## తెలుగు పంచాంగం 14/1/2025, మంగళవారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:58
తిథి
శుక్ల పక్ష చతుర్దశి
ప్రారంభం: జనవరి 13 మధ్యాహ్నం 1:28
ముగింపు: జనవరి 14 మధ్యాహ్నం 3:15
నక్షత్రం
మృగశిర
ప్రారంభం: జనవరి 13 ఉదయం 9:43
ముగింపు: జనవరి 14 మధ్యాహ్నం 11:31
శుభ సమయాలు
అమృతకాలం: ఉదయం 7:15 నుండి 8:50 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:06 నుండి 4:28 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:19 నుండి 1:42 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:33 నుండి 9:14 వరకు
మధ్యాహ్నం 12:42 నుండి 1:24 వరకు
వర్జ్యం: రాత్రి 1:50 నుండి 3:25 వరకు
పండితుల సూచన
మంగళవారం రోజున అంజనేయ స్వామి పూజకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. హనుమాన్ చాలీసా పఠనం, వడమాల సమర్పణ, మరియు సందేశ దానం శుభప్రదం.

## ఘనంగా గురు గోవింద్ సింగ్ మహారాజ్ జయంతి వేడుకలు



**కడ్తాల్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలం గోవిందా పెల్లి తండాలో గురు గోవింద్ సింగ్ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గౌలిగూడకు చెందిన ప్రధాన్ ఇందర్ సింగ్, జంపాల్ సింగ్ మరియు రవీందర్ నాయక్ (మాజీ ఎమ్మెల్యే) తదితర భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కేతవత్తు బాల్య బాబూజీ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు మహారాజ్ ఆశీర్వాదాలను పొందేందుకు ఉత్సాహంగా నిలబడ్డారు. వేడుకలు భక్తుల హృదయాలను ఆనందపరిచాయి మరియు భక్తి పూర్వకంగా సాగాయి.

## వృద్ధులకు సంక్రాంతి కానుక

– వృద్ధులకు మెరుగైన వైద్యం స్థానిక వార్డులోనే కల్పిస్తాం
–కౌన్సిలర్ వెంకటేశ్వర్లు






**వనపర్తి, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా వనపర్తి పట్టణము 21 వ వార్డు స్థానిక కౌన్సిలర్బి వెంకటేశ్వర్లు పలువురు వృద్ధ దంపతులకు సంక్రాంతి కానుకగా కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ స్థానిక 21వ వార్డులో ఉండే వృద్ధులు అందరికీ మెరుగైన వైద్యంకొరకు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు స్థానిక వార్డులోని వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు, నేడు యువత వృద్ధ తల్లిదండ్రులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఆయన అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వంలో వృద్ధులకు ఆసరాగా పింఛన్ క్రమం తప్పకుండా ఇస్తున్నామని, వైద్యశాలలో కూడా వృద్ధులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని ఆయన అన్నారు, వనపర్తి పట్టణ ప్రజలకు ఈ సంక్రాంతి అష్టైశ్వర్యాలను, సంతోషాలను ఇవ్వాలని అందరికీ మంచి జరగాలని పట్టణ ప్రజలకు ముఖ్యంగా 21 వ వార్డు ప్రజలకి ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంగళపల్లి గ్రామంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్



**ఆమనగల్లు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంగళపల్లి గ్రామంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు క్రికెట్ జట్టులకు టీ షర్టు అందజేశారు. ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఎల్లప్పుడూ విద్య, వైద్యం మరియు క్రీడలను ప్రోత్సహించే కార్యకలాపాలు చేపడుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ డైరెక్టర్ అశ్విన్ కుమార్, కోఆర్డినేటర్స్ కొప్పు మహేష్, దుబ్బల భాస్కర్, సింగపాకుల కుమార్ రాము, కొప్పు శ్రీశైలం, నరసింహ బాలరాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కూడా ఈ కార్యక్రమానికి హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. కొప్పు మహేష్ నేతృత్వంలో టీ షర్టు పంపిణీ చేయడంతో టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఆర్.ఎస్.పి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంట్ క్రికెట్ ప్రియులను మరింత ఉత్సాహంతో నింపింది.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవం



**తుక్కుగూడ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి స్వయంభూ దేవస్థానంలో గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. భక్తుల హృదయాలను ఆనందపరిచిన ఈ కార్యక్రమం, ఆధ్యాత్మికతతో నిండిపోయి భక్తులను మంత్రముగ్ధులను చేసింది. విష్ణు, కృష్ణ, రామాచారి, వజ్జా సురేష్ కుమార్ మరియు శర్మ ప్రదీప్ ఆధ్వర్యంలో కళ్యాణం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణం పూల తోరణాలతో, దీపాలతో అందంగా అలంకరించబడింది. గోదా దేవి మరియు రంగనాథ స్వామివారి కళ్యాణం సంప్రదాయ పద్ధతిలో పూర్తయ్యింది. కార్యక్రమ నిర్వహణ అనువంశిక ధర్మకర్తలు శేషం జగన్నాథాచార్యులు మరియు శేషం శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో జరిగింది. వారి నిష్ఠ, సేవ భక్తులను ఆకట్టుకుని, ఆలయ మహిమను మరింత పెంచాయి. ఈ పవిత్ర వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి కళ్యాణాన్ని సాక్షాత్కరించి, ప్రసాదాన్ని స్వీకరించిన భక్తుల హర్షం వినిపించింది. వేడుకలో పాల్గొన్న వారందరూ స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. శ్రీ గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆలయ సాంప్రదాయాలకు, భక్తి భావనలకు ప్రతీకగా నిలిచింది. ఈ ఉత్సవం భక్తులందరికీ మానసిక శాంతిని, ఆధ్యాత్మిక శ్రేయస్సును ప్రసాదించింది. ఆలయ నిర్వహణా కమిటీ, అనువంశిక ధర్మకర్తలు, మరియు ఉత్సవ నిర్వాహకుల కృషి ఈ వేడుకలను మరింత విశేషంగా మలిచింది.

## ముగిసిన హెచ్ పి ఎల్ క్రికెట్ పోటీలు



**గోపాల్ పేట, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
గోపాల్ పేటమండల కేంద్రంలో హనుమండ్ల గడ్డ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. గత మూడు రోజులుగా ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ పోటీలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో బెంగాల్ టైగర్స్, హనుమండ్ల గడ్డ లయన్స్ టీం లు తలపడగా బెంగాల్ టైగర్ టీమ్ ఘన విజయం సాధించి మొదటి స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో హనుమండ్ల గడ్డ లయన్స్ టీం,తృతీయ స్థానంలో హనుమాన్ల గడ్డ గేమ్ చేంజర్స్ నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 15వేల రూపాయల నగదు బహుమతిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షుడు శివన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, సంగనమోని బాలయ్య,కొంకలి వెంకటేష్, కేతపల్లి వెంకటేష్, నాగ శేషు ల ద్వారా అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువజన నాయకుడు మండ్ల సురేందర్ ఐదువేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో హనుమండ్ల గడ్డ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమండ్ల గడ్డ కాలనీ వాసులు శివకృష్ణ, శేఖర్, శరత్ బాబు,మండ్ల ఆంజనేయులు,ప్రేమ్ కుమార్, బాబు, శివుడు ,శ్రీశైలం, చందు, శివకుమార్, బుచ్చన్న, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అధ్యర్యంలో విద్యార్థులకు బెల్టుల ప్రదానం

–ముఖ్య అతిథులు గా సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం




**షాద్ నగర్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రతి విద్యార్థిని విద్యార్థులు శారీరకంగా పటిష్టంగా ఉండాలంటే చదువుతో పాటు వ్యాయామ విద్యలు అవసరమని, వ్యాయామం చేయడం ద్వారా శరీరం దృడంగా తయారవుతుందని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ పులిందర్ రెడ్డి, బాలరాజ్ మాస్టర్ అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం హాజరై కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుంగ్ ఫు విద్యార్థులు అతిథుల ముందు కుంగ్ ఫు విద్యను ప్రదర్శించి అశ్చర్యపరిచారు.కుంగ్ ఫు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అహుతులను ఆకట్టుకున్నారు.ఈ బెల్టుల ప్రదానం కార్యక్రమం లో రవీందర్ రెడ్డి, హరికంత్ రెడ్డి, కీర్తన రెడ్డి, అహ్మద్, దేవేందర్, శివ, ఆర్తి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మేల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మేల్విన్ జోన్స్ 146వ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆయన సేవలను స్మరించుకున్నారు. లయన్స్ క్లబ్, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 220 దేశాలలో సేవలందిస్తున్న గొప్ప నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌గా పేరుగాంచింది.
ఈ ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని కుల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 75 మంది వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సమాజ సేవకుడు పి. కృష్ణారెడ్డి మరియు లయన్ బండెల రాంచంద్రారెడ్డి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్ బండెల రాంచంద్రారెడ్డి జిల్లా చైర్మన్, లయన్ వి. సంపత్ కుమార్ మరియు కురుమిద్ద గ్రామానికి చెందిన పి. కృష్ణారెడ్డి, సిహెచ్. బాలరాజ్ లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుబ్య తండాలో ఘనంగా మత్రల్ పండుగ వేడుకలు



**మాడుగుల, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుబ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో మత్రల్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు పండుగ సందర్భంగా భక్తి భావంతో పూజలు నిర్వహించారు. సాంప్రదాయ భజనలు, పాటలు, నృత్యాలు నిర్వహించి పండుగ ఉత్సవాలను మరింత సంతోషపరిచారు. పండుగ సందర్భంగా గ్రామంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ గ్రామ సమైక్యతను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్రారం నాయక్, నరేందర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ గొప్ప పూజారి, దవురు చంద్య, బిక్క సోమ్లు, సురేష్, శ్రీను, రవి కుమార్, మదుల్ హిర, మదు హన్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




**ఇబ్రహీంపట్నం జనవరి 13( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ అక్షరం మండల కేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) వ్యవసాయ కార్మిక సంఘం గ్రమకమిటిల ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు క్రీడలు క్రీడలు పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యులు మస్కు అరుణ .వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చెనమోని పుష్ప హాజరై క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రైజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శోభ రజియా యశోదమ్మ లావణ్య పుష్ప కీర్తి నిలమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**– రమావత్ రవీంద్ర కుమార్**



**నల్గొండ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని, ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని, సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నారు.

# నల్గొండ జిల్లాలో అఖిలభారత యాదవ రాష్ట్ర మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ




**నల్గొండ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రిగింది. ఈ సందర్భంగా ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ గారు మాట్లాడుతూ, జిల్లాలోని యాదవులంతా సమిష్టిగా యాదవుల అభివృద్ధి కొరకు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే సూర్యాపేట జిల్లాలోని గొల్లగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు మరియు రాష్ట్ర నాయకులు లోడంగి గోవర్ధన్ యాదవ్, సోను బోయిన సుధాకర్ యాదవ్, పిల్లి రామరాజు యాదవ్, పంకజ్ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
కౌన్సిలర్లు, యాదవ సంఘం అధ్యక్షులు, నల్గొండ జిల్లా యూత్ ప్రెసిడెంట్ చందు యాదవ్, మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**/సంగెం ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును అందుకున్న మైనుద్దీన్ ను సొంత గ్రామం ఐన పల్లార్గూడ గ్రామానికి చెందిన జమ్మ జమ్మ మసీద్ మస్లింలు ఘనంగా సన్మానించారు. అనంతరం మైనొద్దిన్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి సహకరించిన తోటి వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహిబే అలీ, యాకూబ్ అలీ, అజ్మత్ అలీ, తాజుద్దీన్, ఫసూద్దీన్, జియా,ఆఫ్రొజ్, వసిముద్దీన్,రఫీ,హైమద్, అబ్దుల్ ఖాదర్, జిలాని. ఫిరోజ్, ఇమ్రాన్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు

# సంస్కృతి సంప్రదాయలను కాపాడుకోవాలి.

**-వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి**






**కడ్తాల్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సంక్రాంతి ముగ్గులు కేవలం అలంకరణ మాత్రమే కాదని, భారతదేశం యొక్క గొప్ప సంస్కృతి, ప్రజల సృజనాత్మకత, సంప్రదాయల స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, అన్నారు. మన సంస్కృతి సంప్రదాయలను కాపాడుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో గూడూరు నారాయణరెడ్డి స్మారకార్థం, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ముగ్గులు సమాజంలోని ఎకత్వాన్ని, మత సామరాస్యాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ముగ్గులు వేయడం ఒక రకమైన ధ్యానం లాంటిందని, ఇదీ మనస్సుకు శాంతి కలిగిస్తుందని తెలిపారు. ముగ్గులు వేయడం ద్వార సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని అన్నారు. అనంతరం జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ముగ్గుల పోటీలను ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొని,సృజనాత్మకతను ప్రదర్శించిన మహిళలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం జ్ఞాన ప్రసూన శర్మ ఆధ్వర్యంలోని న్యాయ నిర్ణేతల బృందం విజేతలను ప్రకటించింది. ప్రథమ బహుమతి స్వప్న (10,116) ద్వితీయ బహుమతి పల్లవి, శారధ (5116) తృతీయ బహుమతులు కావ్య, ప్రేమలత, సంతోష (1116) గెలుచుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహాకులు విజేతలకు బహుమతులు అంద జేయడంతో పాటు, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, డాక్టర్ గూడూరి స్వప్న, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, సత్యంయాదవ్, జహంగీర్అలీ, రాంచందర్, జహంగీర్ బాబా, లక్ష్మన్ చారి,, రాజేందర్ గౌడ్, ఇమ్రాన్, యాదయ్య, జంగారెడ్డి, రాములు, జావీద్, రాజేశ్, రవి,బుచ్చయ్య, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రభుత్వ వైద్యం పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు

**-రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఒకే వైద్యం**
**-విద్యా, వైద్యం, ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**-వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి**




**వనపర్తి, జనవరి 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్): :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ప్రభుత్వ పరంగా అందించే వైద్యం మెరుగ్గా అందించేందుకు తగిన చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు పద్మభూషణ్ డాక్టర్ ప్రసాద్ రావు సారధ్యంలో జన విజ్ఞాన వేదిక సంస్థ సోమవారం వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వైద్య అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావు ని పూలమాలలు శాలువా జ్ఞాపకలతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలో వైద్య సేవలను బలోపేతం కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామని జిల్లా కేంద్రానికి 502 బిడ్డ నూతన ఆసుపత్రి మంజూరు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త నరేందర్, నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గెలుపు ఓటములు పట్టించుకోవద్దు క్రీడా స్ఫూర్తి ని ప్రదర్శించాలి!

**-తాండ్ర రవీందర్ యాచారం బిజెపి మండల అధ్యక్షులు**







**ఇబ్రహీంపట్నం జనవరి 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామం లో సంక్రాతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు , యాచారం సీఐ నర్సింహా రావు , యాచారం మండలం సీనియర్ పాత్రికేయులు సాక్షి రిపోర్టర్ తాండ్ర శ్రీశైలం తో కలిసి క్రీడాకారులకు టీ షర్ట్స్ ఇచ్చి టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు . ఈ సందర్భంగా తాండ్ర రవీందర్ మాట్లాడుతూ ... ప్రీమియర్ లీగ్ కు స్పాన్సర్ గా 120 మందికి టీ షర్ట్స్ ను, బాల్ బ్యాట్ లు గ్రౌండ్ క్లీనింగ్, మెమెంటో లు ప్రథమ, ద్వితీయ, మూడవ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు . యువత కు అన్ని విషయాలలో అండగా ఉంటామని ఆటలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ కు శుభాకాంక్షలు తెలియచేసారు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు మాట్లాడుతూ ఇంత మంది యువకులను చూస్తుంటే సంతోషంగా ఉందని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని చెడు వ్యసనలైన గంజాయి, సిగరెట్, మద్యానికి దూరంగా ఉండాలని కోరారు స్థానిక సీఐ నర్సింహా రావు మాట్లాడుతూ మంచిగా ఆడుకోవాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో క్రీడాకారులు యువత గ్రామస్తులు వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు





**ఇబ్రహీంపట్నం జనవరి 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం తులేకలాన్ ( పెద్దతుండ్ల ) గ్రామంలో నాగటి భాస్కర్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఇటీవల ఆకస్మికంగా మరణించిన ఉద్యోగ సంఘాల నాయకుడు నాగటి భాస్కర్ జ్ఞాపకార్థం తులేకలాన్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు , సామాజిక రుగ్మతలను దూరం చేసేందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దుర్వ్యసనాలకు దూరంగా యువత క్రమశిక్షణతో నైతికంగా ఎదగడానికి క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన నాగటి భాస్కర్ ఉద్యోగ సంఘాల నేతగా ఈ ప్రాంతంలో విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు మెరుగైన సేవలందించినవారు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగటి నరేష్ , కళ్యాణ్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యాచారం సిఐ నర్సింహ్మారావు , ఎస్ఐ రామకృష్ణ , మండల BRS అధ్యక్షుడు బుగ్గరాములు , జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి , మాజీ ఎంపిటిసి నాగటి నాగమణి , మాజీ సర్పంచులు యాదగిరి , బీరప్ప , ఉపసర్పంచ్ రాజిరెడ్డి , సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఉద్యోగ సంఘాల నాయకులు మారయ్య , మక్కపల్లి రాజు , అరుణ గిరి , శ్రవణ్ , చిలుకల సత్యం , హనుమండ్ల గణేష్ , కొర్వి శ్రీకాంత్ , యూత్ నాయకులు పంబలి నగేష్ , అంగద్ కుమార్ , గుజ్జ గిరి , దయ్యాల కిషన్ , నర్సింహ్మా , ఆంజనేయులు , బాష , వీరన్న , జనార్దన్ రెడ్డి , జగన్ యాదవ్ , అచ్చన జంగయ్య , రవి , శ్రీనివాస్ , జంగారెడ్డి , ప్రవీణ్ , మహేందర్ యాదవ్ , అచ్చన మహేష్ , బండి పాండు , గణేశ , మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి





**వంగూరు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వంగూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈరోజు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవియన్ రెడ్డి మరియు అచ్చంపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కామ్య మల్లన్న హాజరయ్యారు. కవియన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి మరియు ఉల్లాసానికి మంచి సాధనం అని, ప్రతి విద్యార్థి క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండేందుకు ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. విద్యాబోధనతో పాటు క్రీడల పట్ల కూడా అవగాహన పెంపొందించడంతో విద్యార్థులు మానసిక ధైర్యం పొందుతారని వివరించారు. ప్రతి గ్రామంలో క్రీడల పట్ల అవగాహన పెంపొందించి, విద్యార్థులను పోటీపడే స్థాయికి తీసుకెళ్ళాలన్నారు. అదేవిధంగా, స్పాన్సర్ అచ్చంపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కావ్య మల్లన్న, ఈ టోర్నమెంట్‌కు ఆర్గనైజేషన్ చేసిన జాంగిర్ %ఉ% టీం, మొదటి బహుమతి 20 వేల రూపాయలు మరియు రెండో బహుమతి 10 వేల రూపాయలను అందచేశారు చేశారు ఈ కార్యక్రమంలో వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి, బాలాజీ సింగ్



**చారకొండ, జనవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో ఎలుక శీను మరియు పలుస ఎల్లయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సత్య హరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, బాధిత కుటుంబాలను పరామర్శించి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బాలేమియా, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె ముస్తఫా (ముజ్జు బాయ్), నాయకులు అలిబాయ రామస్వామి, మల్లేష్, ఎండి సిరాజ్ బిక్కన్, ఎస్.కె అస్లాం, భగవంత్, మల్లికార్జున్, కార్తీక్, రాజు యాదవ్, ప్రశాంత్, అంజయ్య, వెంకటయ్య, జంగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేసి, వారి కష్టాలను దాటవేయడానికి సహాయం అందించారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్



**వెల్దండ, జనవరి 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, జక్కుల శ్రీనివాస్ యాదవ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి చర్చించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మనోధైర్యాన్ని పెంపొందించి, కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, నిత్యం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

# కల్వకుర్తిలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్



**కల్వకుర్తి, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో జయప్రకాష్ నగర్ తండా మరియు రాంనగర్ తండాలలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. జయప్రకాష్ నగర్ గురుకుల పాఠశాల ఆవరణలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించబడుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాల విద్యార్థులను చైతన్యపరిచే విధంగా క్రీడా పోటీల నిర్వహణపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో చదువు తోపాటు క్రీడల పట్ల కూడా అవగాహన కల్పించాలని, క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని ముఖ్యమంత్రి వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ హనుమ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దాస్యనాయక్, సింగల్ విండో డైరెక్టర్ రాము నాయక్, శంకర్ నాయక్, నిరంజన్ నాయక్, పిటి శివకుమార్, నారాయణ రాజు, శంకర్ యోగి, తిరుపతి, కృష్ణ, రమేష్, రాజేందర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు క్రీడ పట్ల ఆసక్తి చూపించారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే పై వచ్చిన ఆరోపణలు తప్పు

## – మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్

**నర్సింహులపేట,జనవరి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పై వచ్చిన ఆరోప ణలపై తీవ్రంగా ఖండించడం జరిగింది. నర్సింహుల పేట మండ ల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ . సోషల్ మీడియా మాధ్య మాలలో అసత్య ప్రచా రాలకు పాల్పడుతున్న కొందరు గిరిజన ఎమ్మెల్యే అయిన డాక్టర్ రామచంద్రనాయక్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆయన అన్నారు. డోర్నకల్ అభివృద్ధిగా కృషి చేస్తూ ప్రతి ఒక్కరి కార్యకర్తను పరామర్శిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపగడపకు చేరాలని ఎమ్మెల్యే పాటుపడుతున్నారని అన్నారు. అధిష్టానంలో తనకంటూ ఒక గుర్తింపు స్థానం తెచ్చుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే పై బురద జల్లితే ఊరుకోమని లేదని దీటుగా హెచ్చరించారు. దీన్ని ఓరవలేక కొందరు వారిపై భూ కబ్జా కు పాల్పడ్డారని తప్పుడు ప్రచారం మానుకోవాలి ఎమ్మెల్యే పై ఇష్టం వచ్చినట్టు అనటం సబబు కాదని వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని లేకపోతే రానున్న రోజుల వారికి బుద్ధి చెప్పే పరిస్థితులు దాపరిస్తాయని మండిపడ్డారు.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ఘనత మా ప్రభుత్వానిది.

## -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్ నగర్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో విలేకర్ల సమావేశం లోఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు పథకాలను ఈ సంక్రాతికి ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి కి, కేబినెట్ కు ధన్యవాదములు తెలిపారు. గత ప్రభుత్వం రైతు బందు పేరిట పెద్దలకు, గుట్టలకు, రోడ్లకు కూడా కట్టబెట్టి ప్తజాదనాన్ని 21000 కోట్లు వృధా చేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేసి కేవలం సాగు చేస్తున్న రైతులకు మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కమిటీ లు వేసి రైతు భరోసా కు అర్హులైన రైతులను గుర్తించి బహిర్గతంగా గ్రామ సచివాలయం లో వెల్లడిస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఇల్లు లేని పేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించడమే ధ్యేయమన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు అసంపూర్తిగా, నాణ్యత లేకుండా నిర్మించి నివాసలకు నిరూపయోగంగా ఉన్నాయన్నారు. రాష్టం లో గత పది సంవత్సరాలనుండి ఒక్క రేషన్ కార్డు కూడా వ్వలేదని, త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని సన్నబియ్యం ఇస్తామని అన్నారు.

# అంతా నీ చేతుల్లోనే..!

రంగారెడ్డి జిల్లా జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :

నీ జీవితంలో...!
కొన్ని పరిస్థితుల్లో
కొన్ని సందర్భాల్లో
సమస్యలు ఎక్కువై
నీవు ఇబ్బందులు పడవచ్చు
నీ బ్రతుకు దుర్భరం కావొచ్చు

నీ చుట్టూ ఉన్న వాళ్ళు
నిన్ను హేళన చేయవచ్చు
నీ దగ్గరి వాళ్ళు-మిత్రులు
తమ తమ అవసరాలకు
అనేక విధాలుగా సాయం పొంది
ఇప్పుడు నిన్ను గుర్తించ పోవచ్చు

నీవు కష్టాలలో ఉన్నప్పుడు
ఎవరూ నీ ప్రక్కన నిలువరు
ఎవరూ నిన్ను ప్రక్కకు నెట్టరు

నీ సంతోషం చూసి
ఎవరు కుళ్ళుకుంటారో
నీ బాధలను చూసి
ఎవరు ప్రేమగా పలకరిస్తారో
వాళ్ళను గుర్తించడం నీ విజ్ఞత

ఎందుకంటే...!
కొందరు నిన్ను ఊబిలోకి
తోయడానికి ప్రయత్నిస్తారు
ఇంకొందరు నీ ప్రక్కనే వుంటూ
నీకు గోతులను తీస్తుంటారు
అలాంటి వాళ్ళతోనే జాగ్రత్తా..!

క్లిష్టమైన పరిస్థితులు
నిన్ను చుట్టుముట్టినా..!
నా అనేవారు నీకు సాయం
చేయకపోయినా...!!
ఏమాత్రం దిగులు చెందకు
ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకు

నీవు పసిప్రాయంలో
నిలబడడానికి ఎన్నోసార్లు
క్రింద పడుతూ...,లేస్తూ...,
దెబ్బలు తగిలించుకున్నావుగా

అయితేనేం..!
ఈరోజు నిలబడుతున్నావు
పరిగెత్తగలుగుతున్నావూ..!
ప్రయత్నం అనేది
నీ పసితనం నుండే
మొదలైందని గమనించూ..!
ఇప్పుడు నిలబడడానికి
నిరంతరం ప్రయత్నించూ..!!

ఇష్టాలు...! కష్టాలు...!!
లాభాలు...! నష్టాలు...!!
అవమానాలు సన్మానాలు
సంతోషాలు...! బాధలు..!!
సుఖాలు...! దుఃఖాలు...!!

వాటి గురించి
ఎప్పుడూ ఆలోచించకు
నీవు చేయాల్సింది ఒక్కటే
అదే..! నీ ప్రయత్నం..!!
నిరంతరం చేస్తూనే సాగిపో..!

ఒకవేళ నీతో కాని పక్షంలో
అంతా కాలానికే వదిలేసేయ్
అంతా సవ్యంగా సాగిపోతుంది

ప్రయత్నించడం సమర్థుల లక్షణం
ప్రయత్నం చేయకపోవడం
సోమరులూ అసమర్థుల లక్షణం

నీ సమర్థతను నీవు
నిరూపించుకుంటావా..!?
అసమర్థుడిగానే మిగిలిపోతావా..?
అంతా..! నీ చేతు(త)ల్లోనే ఉంది..!

డా"జోగు కృష్ణయ్య రంగారెడ్డి జిల్లా


డా"జోగు కృష్ణయ్య

# కొండారెడ్డిపల్లిలో భోగి మంటలు వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి



వంగూరు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లిలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి మంటలు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవియన్ రెడ్డి తన స్వగ్రామంలో కుటుంబ సభ్యులతో, మిత్రబృందంతో, సహచరులతో కలిసి భోగి పండుగలో పాల్గొన్నారు. భోగి పండుగ విశిష్టత గురించి ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలో మొదటిది భోగి పండుగ అని, ఈరోజు ఇంద్ర దేవుడు మరియు వరుణ దేవుని పూజలు నిర్వహించి వర్షాలు బాగా వచ్చి పంటలు పండాలని కోరుకుంటామని తెలిపారు. ఈ పండుగకు విశిష్టత ఉందని, దక్షిణాయన కాలంలో పడిన కష్టాలు తొలగిపోయి ఉత్తరాయన కాలంలో సుఖసంతోషాలు కలగడమే భోగి పండుగ విశేషం అని వివరించారు. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి రాఘవేందర్, చందు, అనిల్, కృష్ణ, రాము, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరందరూ భోగి మంటలు వేడుకలో పాల్గొని భక్తిపూర్వకంగా పూజలు చేశారు.



## ఆర్మీ డే వేడుకలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆహ్వానం



వెల్దండ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండల కేంద్రంలో ఈనెల 15న సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్మీ డే వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యేను వెల్దండలో జరగబోయే ఆర్మీ డే వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భారత్ గౌడ్, రామకృష్ణ, మల్లేష్ గౌడ్, సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ గౌడ్, పురుషోత్తం చారి, శీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు



వెల్దండ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, వెల్దండ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పోటీలో ప్రథమ బహుమతిని M . సృజన, రెండో బహుమతిని జి. పూజిత, మరియు మూడో బహుమతిని శివమణి గెలుచుకున్నారు. కృష్ణారెడ్డి నేతృత్వంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయేందర్ రెడ్డి, వజ్రం ఉప్పు, ఆంజనేయులు, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు రామస్వామి, అల్వాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన ఈ పోటీలు గ్రామ ప్రజల సందడిని మరింత పెంచాయి.

## చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ హెచ్చరిక



కేసముద్రం,జనవరి 13, (నీలగిరి ఎక్స్ ప్రెస్)
చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కేసముద్రం ఎస్సై హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపతంగులు ఎగురవేస్తారని దానిని దృష్టిలో ఉంచుకొని కొందరు చైనా మాంజాను ఉపయోగించడం వల్ల అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.అక్రమంగా చైనామంజాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం లో ఎస్సై దంపతులు



జనవరి 13 చెన్నారావుపేట(నీలగిరి ఎక్స్ ప్రెస్)
చెన్నారావుపేటమండలంలోని లింగగిరి గ్రామంలోఎస్సై రాజేష్ రెడ్డి-స్రుజన నూతన దంపతులు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గోదాదేవి కళ్యాణం పాల్గొన్నారు వారితో పాటు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ పతంగులు ఎగురవేసే సమయంలో యువత పిల్లలు వారి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు గాలిపటాలకు చైనా మాంజాను వాడొద్దని సూచించారు అలాగే శ్రీలక్ష్మిచెన్నకేశవ ఆలయ చుట్టూపక్కల గాని మద్యంసేవించి భక్తులకు ఇబ్బంది కలిగించిన గాని రోడ్డు మీద వాహనాలు నిలపరాదని పార్కింగ్ ప్లేస్ లోనే నిలుపుకోవాలని లేనిచో చట్టరీత్యమైన చర్యలు తీసుకోబడును

## కోడి పందెంరాయుళ్లకు పోలీస్ కౌన్సిలింగ్

-వియం.బంజర ఎస్సై వెంకటేష్



/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వియం.బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని వియం.బంజారా ఎస్సై వేంకటేశ్ అన్నారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలను నిర్వహించేందుకు వాహనాలలో పందెం కోళ్ళను తీసుకెళ్తున్న పందెం రాయుళ్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.వాహనాల తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించి తనిఖీలో పందెం కోళ్లను వాహనాలలో తరలిస్తున్న వారిని తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఎక్కడ కూడా పందాలు నిర్వహించరాదని,నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో టాస్క్ ఫోర్స్,స్థానిక పోలీసు బృందాలు డోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. కోడిపందేలు,జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వియం.బంజారా పరిధిలోని ముత్తగూడెం,కుప్పెనకునట్ల, కారాయిగూడెం,సత్తుపల్లి పరిధిలోని గంగారం, సాదాశివపేట,కిష్టారం,సిద్దిరాం, తుంబూరూ,వేంసూరు పరిధిలోని కందుకూరు,బీమవరం,దిద్దుపూడి ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.